క్లుప్తంగా

రహదారి విస్తరణ పనుల పరిశీలన



రహదారి విస్తరణ బాధితులతో మాట్లాడుతున్న మేకపాటి

కలిగిరి: కావలి–దుత్తలూరు జాతీయ రహదారి విస్తరణ పనులను ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. కలిగిరిలో తహసీల్దార్ కార్యాలయం సెంటర్‌లో రహదారి విస్తరణ 40 అడుగులు చేపడుతామని నష్టపరిహారం అందజేసి ప్రస్తుతం 50 అడుగులకు మార్కింగ్ ఇచ్చారని పలువురు బాధితులు మేకపాటి వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. 50 అడుగులు విస్తరణ చేపడితే సర్వం కోల్పోతామని వాపోయారు. దీనిపై స్పందించిన మేకపాటి విస్తరణ మార్కింగ్ వేసిన ప్రాంతాన్ని పరిశీలించారు. తహసీల్దార్ శ్రీరామకృష్ణతో చర్చించారు. ఉన్నతాధికారుల దృష్టికి సమస్యను తీసుకువెళ్తామని అప్పటి వరకు తాత్కాలికం విస్తరణ పనులు ఆపాలని సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడ్డి, జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సుబ్బారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రికార్డులు పరిశీలించిన డీఈ



రికార్డులు పరిశీలిస్తున్న డీఈ శ్రీహరిగోపాల్

సంగం: సంగంలోని గృహ నిర్మాణశాఖ కార్యాలయాన్ని ఆ శాఖ డీఈ శ్రీహరిగోపాల్ శుక్రవారం తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించి గృహ నిర్మాణాల పురోగతి గురించి ఏఈ కరిముల్లాను అడిగి తెలుసుకున్నారు. డీఈ మాట్లాడుతూ నియోజకవర్గంలో 8,844 గృహాలు వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్నాయని, ప్రస్తుతం కురుస్తున్న వర్షాల కారణంగా నిర్మాణ పనులు కొంత ఆలస్యమయ్యాయని, వర్షాలు తగ్గిన వెంటనే నిర్మాణాలు వేగవంతం చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ సూచనల మేరకు డిసెంబర్ నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

యువత ఓటు హక్కు నమోదు చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఆర్డీఓ మధులత

సోమశిల: 18 ఏళ్లు నిండిన యువతీ, యువకులు ఓటు నమోదు చేసుకోవాలని ఆత్మకూరు ఆర్డీఓ మధులత అన్నారు. అనంతసాగరంలోని వికాస్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఓటు ప్రాధాన్యతపై డిగ్రీ విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ ఓటు హక్కు ఒక ఆయుధం లాంటిదని, ప్రతి ఒక్కరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆమె వెంట తహసీల్దారు సుభాషిణి, ప్రిన్సిపాల్ నరసింహులు, డైరెక్టర్ జిలాని తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతగా ఓటు నమోదు

మర్రిపాడు: కేంద్ర ఎన్నికల సంఘం డిసెంబర్ 9వ తేదీ వరకు ఓటర్ల నమోదు, మార్పులు, తొలగింపులకు అవకాశం కల్పించిందని, బూత్ లెవల్ అధికారులు ఈ ప్రక్రియను బాధ్యతగా చేపట్టాలని ఆత్మకూరు ఆర్డీఓ కురబ మధులత అన్నారు. శుక్రవారం మర్రిపాడు తహసీల్దారు కార్యాలయంలో మండలంలోని పోలింగ్ కేంద్రాల బూత్ లెవల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఆర్డీఓ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేసేలా బీఎల్‌ఓలు బాధ్యత వహించాలన్నారు. ఆమె వెంట తహసీల్దారు ఆనందరావు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అల్లూరు: విద్యుత్ సబ్‌స్టేషన్ మరమ్మతుల నిమిత్తం మండలంలో శనివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని విద్యుత్ శాఖ ఏఈ షేక్ మస్తాన్ తెలిపారు.

కొండాపురం: మండలంలోని 19 పంచాయతీల్లో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు విద్యుత్ ఉండదని కొండాపురం విద్యుత్ ఇన్‌చార్జి ఏఈ దినేష్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీడా మైదానాల పరిశీలన

ఉదయగిరి: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల క్రీడా మైదానాలను శుక్రవారం ఎంఈఓ తోట శ్రీనివాసులు, ఈటీపీఆర్డీ మల్లికార్జున పరిశీలించారు. గండిపాళెం జెడ్పీ, గురుకులం, వెంగళరావునగర్, తిరుమలాపురం, కొండాయపాలెం పాఠశాలల క్రీడా స్థలాలను పరిశీలించారు. జనవరి 5న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. వాటి నిర్వహణకు అవసరమైన క్రీడా మైదానాలను ముందస్తుగా గుర్తించడం జరుగుతోందన్నారు.

ప్రజల దృష్టి మరల్చడానికే ప్రతిపక్షాలు కుట్రలు

- జగనన్న కాలనీలో ఇళ్ల నిర్మాణానికి ముందుకొస్తే అదనంగా రూ.5 వేలు ఇస్తా
- సామాజిక సాధికార యాత్ర విజయవంతం చేసిన ప్రజలకు కృతజ్ఞతలు
- కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి

కావలి: 'అధికారంలో ఉన్నంత కాలం గ్రాఫిక్స్ మాయాజాలంతో ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారు. దుర్మార్గమైన పాలన సాగించి ప్రజల జీవన ప్రమాణాలను, సంపదను చిన్నాభిన్నం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి పనులు, పారదర్శకమైన పాలనను చూసి దేశ ప్రధాని నుంచి, వివిధ రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నారు. గడిచిన నాలుగున్నరేళ్లగా నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి పనులు నుంచి ప్రజలు దృష్టి మరల్చడానికి కుట్రలు చేస్తూ ఎల్లో మీడియాలో అసత్య విష ప్రచారాలు చేసే పనిలో తలమునకలై ఉన్నారు' అని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. శుక్రవారం తన నివాసంలో ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి విలేకరులతో మాట్లాడుతూ కావలి పట్టణంలోని ముసునూరులో జగనన్న కాలనీలో 4,150 గృహాలు నిర్మాణాలు జరుగుతున్నాయని, లబ్ధిదారులు నిర్మించుకోలేమని చెబితే వారి ఇళ్లను కొందరు నిర్మిస్తున్నారని చెప్పారు. అయితే అందులో అవినీతి జరిగిందని, దోపిడీ అంటూ కారుకూతలు కూస్తున్న వారు ఇళ్లను నిర్మించడానికి సిద్ధపడితే ప్రభుత్వం ఇచ్చే నిధులు కాకుండా తన సొంత నిధులు ఒక్కో ఇంటికి రూ.5,000 అదనంగా ఇస్తానని ఎమ్మెల్యే సవాల్ చేశారు. చంద్రబాబు పాలనలో పేదలకు ఇంటి స్థలం కూడా ఇవ్వడానికి మనస్సు రాని టీడీపీ నాయకులు, జగనన్న ప్రభుత్వంలో కావలి నియోజకవర్గంలో పేదలకు ఇంటి స్థలాలు ఇచ్చి, 20,000 పక్కాగృహాలు నిర్మిస్తుంటే కడుపు మంటతో రగిలిపోతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. అందుకే కోర్టుల్లో కేసులు వేసి ఇంటి స్థలాలు ఇవ్వకుండా టీడీపీ నాయకులు అడ్డుకుంటున్నారన్నారు. టీడీపీ నాయకులు, వారి తోక పార్టీ నాయకులకు ఎల్లో మీడియా తాటాకు చప్పుళ్లకు, ఉడత ఊపులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. కావలి నియోజకవర్గంలో భవిష్యత్ తరాల ఆర్థిక, జీవన ప్రమాణాలు మెరుగుపడేందుకు దోహదపడే రామాయపట్నం పోర్టు, జువ్వలదిన్నె ఫిషింగ్ హార్బర్‌లను రూ. వేల కోట్లతో నిర్మించేది అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. ఈ రెండు ప్రాజెక్టులతో ఉద్యోగ, ఉపాధి అవకాశాలతో పాటు ఆస్తులకు విలువ పెరిగే ఇలాంటి ప్రాజెక్టులు వల్ల రాబోయే రోజుల్లో ఏర్పాటయ్యే పరిశ్రమలు వల్ల ఈ ప్రాంత స్వరూపమే సంపూర్ణంగా మారిపోతోందన్నారు. గ్రామాల్లో సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ క్లినిక్‌లు తదితర వాటితో కూడిన భవనాలు, సిబ్బంది కలిగి ఉండడం అభివృద్ధి కాదాని ఎమ్మెల్యే నిలదీశారు. కళ్లు ఉండి కడుపు మంటతో చూడలేకపోతున్న టీడీపీ నాయకులకు, తోక పార్టీలకు ప్రజలే బుద్ధి చెబుతారన్నారు. ఈ నెలాఖరులో పట్టణంలో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకులకు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ పైప్‌లైన్ తో అనుసంధానం చేసి పూర్తి స్థాయిలో నీటి సరఫరా చేస్తామని ప్రకటించారు. సాధికారిక బస్సు యాత్రను విజవంతం చేసిన నియోజకవర్గ ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి కృజ్ఞతలు చెప్పారు.

బీజేపీని ముంచేసిన చరిత్ర భరత్‌కుమార్‌ది

కావలి: బీజేపీ భరత్‌ను నమ్మి జిల్లా అధ్యక్ష పదవిని ఇస్తే పార్టీని నట్టేట ముంచేసిన చరిత్ర అని వైఎస్సార్‌సీపీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కావలిలో శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. పార్టీ బోగోలు అధ్యక్షుడు ఎం. వీర రఘుయాదవ్ మాట్లాడుతూ భరత్‌కుమార్ నీతి, నిజాయితీ గురించి మాట్లాడటం సిగ్గు చేటన్నారు. సీఎం జగనన్న నుంచి ఎమ్మెల్యే ప్రతాప్‌కుమార్‌రెడ్డి వరకు ప్రజల సంక్షేమం, అభివృద్ధి పైనే దృష్టి సారించి పనులు చేస్తున్నారని తెలిపారు. దగదర్తి ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ అభివృద్ధి పనులను అడ్డుకోవడానికి టీడీపీ నేతలు విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు. కావలి పట్టణ అధ్యక్షుడు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ నేత కుందుర్తి శ్రీనివాసులు, కావలి జెడ్పీటీసీ జంపాని రాఘవులు, అల్లూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బీద రమేష్, పార్టీ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు కనమర్లపూడి వెంకటనారాయణ, నాయకులు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి, నెల్లూరు వెంకటేశ్వరరెడ్డి, గుర్రం వెంకటేశ్వర్లు, షేక్ నాయబ్ రసూల్, అమరా వేదగిరి, మండలి కృష్ణారావు, నీలం సాయి తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత సీఎంను ఆశీర్వదించండి



వాల్‌పోస్టరు ఆవిష్కరిస్తున్న సమన్వయకర్త రాజారెడ్డి



నర్రవాడ సెంటర్‌లో జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం



కలిగిరిలో జగనన్న శాశ్వత భూహక్కు పత్రాలు పంపిణీ

- వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త రాజారెడ్డి

వింజమూరు(ఉదయగిరి): రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధిని పరుగులు తీయిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని 2024 ఎన్నికల్లో ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ ఉదయగిరి నియోజకవర్గ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. వింజమూరులోని సచివాలయం–4లో శుక్రవారం జరిగిన 'ఏపీకి జగన్ ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల ఏర్పాటు చేయడంతో పాటు సముద్ర తీరాన్ని వాణిజ్య పరంగా అభివృద్ధి పరిచేందుకు అనేక ఓడరేవులు, హార్బర్‌లు ఏర్పాటు చేయిస్తున్న ఘనత సీఎం జగన్‌కే దక్కుతుందన్నారు. అంతకు ముందు సంక్షేమ వివరాలు తెలియజేసే వాల్ పోస్టరు ఆవిష్కరించారు. జెడ్పీటీసీ గణపం బాలకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనరు రేవునూరు శ్రీనివాసులురెడ్డి, సొసైటీ అధ్యక్షుడు మలిరెడ్డి విజయ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి లబ్ధి

కలిగిరి: ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చిన ఘనత దేశంలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్‌రెడ్డి తెలి పారు. కలిగిరి బిట్–2 సచివాలయంలో 'ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. మేకపాటి మాట్లాడుతూ నియోజకవర్గంలో సుమారు రూ.1600 కోట్లు సంక్షేమ పథకాల ద్వారా ప్రజలకు అందించినట్లు వివరించారు. పలువురు రైతులకు జగనన్న శాశ్వత భూ హక్కులు పత్రాలను పంపిణీ చేశారు. అనంతరం జిర్రావారిపాళెంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ సభ్యుడు పాలూరు మాల్యాద్రిరెడ్డి, మండల కన్వీనర్ కాటం రవీంద్రారెడి జేసీఎస్ కన్వీనర్ సీహెచ్ సుబ్బారెడ్డి, పీసీఎస్ చైర్మన్లు బొర్రా మస్తాన్‌రెడ్డి, ములకా శ్రీనివాసులురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే రాష్ట్రానికి భవిష్యత్

దుత్తలూరు: రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే మంచి భవిష్యత్ లభిస్తుందని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు దొంతిరెడ్డి వాసుదేవరెడ్డి తెలిపారు. శుక్రవారం మండలంలోని నర్రవాడలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనరు అన్నంరెడ్డి వెంకటేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథికి అండగా నిలుద్దాం

కొండాపురం: రాష్ట్రంలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందిస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాలని జేసీఎస్ కన్వీనరు యారవ నరసింహారావు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చిమిలి రవీంద్ర అన్నారు. శుక్రవారం మండలంలోని పార్లపల్లి సచివాలయంలో 'ఏపీకి జగన్‌కు ఎందుకు కావాలి' కార్యక్రమం నిర్వహించారు. అధికారులు సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరించారు. స్థానిక బస్టాండ్ సెంటర్‌లో పార్టీ జెండా ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమాల సారథి జగనన్న

ఆత్మకూరు: రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి లబ్ధిదారుల ఇళ్లకే అందిస్తున్న వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమాల సారథి అని పలువురు వక్తలు కొనియాడారు. 'ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని మున్సిపాలిటీలోని అరుంధతీయవాడ సచివాలయంలో మున్సిపల్ కమిషనర్ బి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, పట్టణ పార్టీ అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనంద్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ డాక్టర్ సీహెచ్ ఆదిశేషయ్య కౌన్సిలర్లు మహబూబ్‌బాషా, పెంచలయ్య, తిరుపతమ్మ, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇంటికి సంక్షేమానికి జగన్ అవసరం

కావలి: ప్రతి ఇంటికి సంక్షేమం కావాలంటే.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని ఎంపీపీ తాళ్లూరు ప్రసాద్‌నాయుడు, జెడ్పీటీసీ సభ్యురాలు తాళ్లూరు స్వరూపరాణి అన్నారు. శుక్రవారం దగదరి సచివాలయం–1లో 'వై ఏపీ నీడ్స్ జగన్' అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. మిక్స్‌డ్ కాలనీలో ఇంటింటికీ వెళ్లి సంక్షేమ, అభివృద్ధి పథకాల ద్వారా గ్రామానికి చేసిన మంచిని గణాంకాలతో సహా వివరించారు.

ఆంధ్రాకు జగనన్నే కావాలి

సోమశిల: 2024 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రిగా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తారని, ఆంధ్రాకు జగనన్నే కావాలని ఎంపీపీ పెయ్యల సంపూర్ణమ్మ, మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి అన్నారు. అనంతసాగరం సచివాలయం–2లో ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి సంక్షేమానికి మళ్లీ జగనన్నే కావాలి

వరికుంటపాడు: రాష్ట్రంలో అభివృద్ధి, ప్రజా సంక్షేమం కార్యక్రమాలు కొనసాగాలంటే మళ్లీ జగనన్నే ఏపీకి ముఖ్యమంత్రిగా కొనసాగించుకోవాల్సిన అవసరం ఉందని ఎంపీపీ గవదగట్ల వెంకటమ్మ, జేసీఎస్ కన్వీనర్ బొడ్డు వెంకటేశ్వర్లు, సొసైటీ అధ్యక్షుడు గుంటుపల్లి రామాంజనేయులు అన్నారు. మండలంలోని రామాపురంలో శుక్రవారం జరిగిన ఆంధ్రకు జగన్ ఎందుకు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. సచివాలయ పరిధిలో జగన్ పాలనలో లబ్ధిపొందిన లబ్ధిదారుల వివరాల జాబితాను ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం తథ్యం

సీతారామపురం(ఉదయగిరి): 2024 ఎన్నికల్లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ కావడం తథ్యమని ఎంపీపీ చింతంరెడ్డి పద్మావతి అన్నారు. సీతారామపురం బిట్–2 సచివాలయంలో శుక్రవారం జగన్ ఏపీకి ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథిగా దేశానికే ఆదర్శం

సంగం: ప్రతి కుటుంబ సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశానికే ఆదర్శ ముఖ్యమంత్రి అని మండల అధ్యక్షుడు పులగం శంకర్‌రెడ్డి, నేత కంటాబత్తిన రఘునాథరెడ్డి అన్నారు. శుక్రవారం సంగం సచివాలయం–2లో పరిధిలో 'ఆంధ్రాకు ఎందుకు జగనే కావాలంటే..' నిర్వహించారు. తొలుత సంక్షేమ పథకాల బోర్డులను అధికారులు ప్రదర్శించారు. వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించారు. జెడ్పీటీసీ రావుల లక్ష్మి, ఎంపీడీఓ గోపి, హౌసింగ్ ఏఈ కరిముల్లా పాల్గొన్నారు.

జగనన్నే మళ్లీ సీఎంగా ఉండాలి

చేజర్ల: ప్రజలందరి అవసరాలను గుర్తించి వారికి అన్ని సంక్షేమ పథకాలను అందజేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ఆంధ్రాకు సీఎంగా ఉండాలని ఎంపీపీ తూమాటి విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని మడపల్లిలో 'ఏపీకి జగనే ఎందుకు కావాలి' నిర్వహించారు. తొలుత డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరించారు. జెడ్పీటీసీ పీర్ల పార్థసారథి, జేసీఎస్ కన్వీనర్ పూనూరు బాలంగాధర్ రెడ్డి, వైఎస్సార్‌సీపీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ పోలంరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు.. పేదలకు వరాలు

ఆత్మకూరురూరల్: ప్రభుత్వం నవరత్నాలు పథకాల్లో భాగంగా చేపట్టిన సంక్షేమ పథకాలు పేదలు అందరికీ వరంలాంటివని ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మండలంలోని బట్టేపాడు, నువ్వూరుపాడులో శుక్రవారం 'ఆంధ్రకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమా న్ని నిర్వహించారు. పార్టీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ వల్లభనేని రాజేంద్ర, ఆత్మకూరు, బట్టేపాడు సొసైటీ అధ్యక్షుడు సానా వేణుగోపాల్ రెడ్డి, బొమ్మిరెడ్డి రవికుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

అభివృద్ధి ప్రదాత, సంక్షేమ సారథి

మర్రిపాడు: ప్రజల ఆర్థికాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని సంక్షేమ పథకాలు అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని నాయకులు అన్నారు. శుక్రవారం మండలంలోని ఇర్లపాడు సచివాలయంలో 'ఆంధ్రాకు జగనే ఎందుకు కావాలి' కార్యక్రమాన్ని నిర్వహించారు. సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బొర్రా సుబ్బిరెడ్డి, మాజీ కన్వీనర్ గంగవరపు శ్రీనివాసులునాయుడు, జేసీఎస్ కన్వీనర్ మోహన్‌రెడ్డి, ఎంపీడీఓ నాగమణి, భీమవరం సొసైటీ చైర్మన్ సోమల మాధవరెడి పాల్గొన్నారు.







సంగంలో.. నువ్వూరుపాడులో చేజర్లలో..



ఆత్మకూరురూరల్: సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎంపీపీ



మర్రిపాడు: సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరణ



సంక్షేమ పథకాల డిస్‌ప్లే బోర్డు ఆవిష్కరిస్తున్న నాయకులు



ఆత్మకూరు: మాట్లాడుతున్న అల్లారెడ్డి ఆనందరెడ్డి



బుక్స్ పంపిణీ చేస్తున్న దగదర్తి జెడ్పీటీసీ తాళ్లూరు స్వరూపరాణి



సోమశిల: ప్రచార పత్రాలను అందజేస్తున్న ఎంపీపీ



సీతారామపురం(ఉదయగిరి): పథకాల బోర్డు ఆవిష్కరణ



వరికుంటపాడు: పథకాల బోర్డును ఆవిష్కరణ

కుల, మత, పార్టీలకతీతంగా సంక్షేమ ఫలాలు



సీతారామపురంలో పర్యటిస్తున్న రాజారెడ్డి

సీతారామపురం (ఉదయగిరి): రాష్ట్రంలో కుల, మత బేధాలు లేకుండా సంక్షేమ పథకాలు అందుతున్నాయని, దేశంలోని ఏ రాష్ట్రంలో చేయని విధంగా మన రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని ఉదయగిరి నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త మేకపాటి రాజారెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండలంలోని బిట్–2 సచివాలయ పరిధిలోని తోటకాలనీ, బెస్తకాలనీల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు అందించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరముందన్నారు. ఎన్నికల్లో హామీల్లో 99 శాతం హామీలు ఇచ్చిన మాట ప్రకారం అమలు చేశారన్నారు. ప్రజల్లో టీడీపీపై విశ్వాసం కోల్పోయిందని, ఆ పార్టీ కనుమరుగయ్యే పరిస్థితి నెలకొందన్నారు. మరోసారి 2024లో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సీఎం అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు చింతంరెడ్డి సుబ్బారెడ్డి, ఎంపీపీ పద్మావతి, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు చప్పిడి తిరుపతిరెడ్డి, మండల ఉపాధ్యక్షుడు బసిరెడ్డి కృష్ణారెడ్డి, మండల జేసీఎస్ కన్వీనరు బాలినేని మాబయ్య, నాయకులు ఈరి ప్రసాద్, గుర్రం సుబ్బయ్య, అధికారులు, సచివాలయ కన్వీనర్లు పాల్గొన్నారు.

'బెదిరింపులకు పాల్పడుతున్నారు'



ఆర్డీఓకు ఫిర్యాదుచేస్తున్న అధికారులు

ఆత్మకూరు: ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల వార్డెన్లను, సిబ్బందిని విద్యార్థి సంఘాల పేరుతో కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారని ఏబీసీడబ్ల్యూఓ సీహెచ్ శ్రీదేవి ఆధ్వర్యంలో పలువురు వార్డెన్లు, సిబ్బంది ఆత్మకూరు ఆర్డీఓ కె మధులతకు ఫిర్యాదు చేశారు. ఏబీసీ డబ్ల్యూఓ శ్రీదేవి మాట్లాడుతూ తన పరిధిలో 18 బీసీ హాస్టళ్లు ఉన్నాయన్నారు. గతంలో ఎప్పుడు ఇలాంటి పరిస్థితి లేదని, మితిమీరిన ధోరణిలో తనకే పలుమార్లు ఫోన్లు చేసి బెదిరించడంతో ఇక విధిలేక అధికారులకు, పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు ఆమె తెలిపారు. దీంతో ఆర్డీఓ కె మధులత ఆ ఫోన్ నంబర్ల ఆధారంగా వారిపై చర్యలు తీసుకోవాలని డీఎస్పీ ఎస్.కోటారెడ్డిని ఫోన్ ద్వారా ఆదేశించారు.